క్లుప్తంగా

వైద్యులకు ఘన సన్మానం



వనపర్తి క్రైం: పట్టణ ప్రజావైద్యశాల వైద్యులు మురళీధర్, శారదను గురువారం వనపర్తి సాహితీ కళావేదిక సభ్యులు శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఆస్పత్రిని స్థాపించారని, ఇందులో దాదాపు 500మందికి ఉపాధి కల్పించారని కొనియాడారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్, నారాయణ రెడ్డి, బైరోజు చంద్రశేఖర్, సత్తార్, గిరిజరాజు, శ్రీనివాసులు, శ్యాంసుందర్, శివలింగం, చెన్న పద్మ, సత్యనారాయణ, రామిరెడ్డి ఉన్నారు.

మానసిక రోగులకు వైద్య పరీక్షలు



పాన్‌గల్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గురువారం మానసిక రోగులకు వైద్య నిపుణురాలు డాక్టర్ అంబుజా ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశామన్నారు. వారు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు సూచనలను కుటుంబ సభ్యులకు వివరించామన్నారు.

గర్భిణులకు సీమంతం



వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలోని 4వ వార్డులోని నర్సింగాయపల్లిలో వార్డు కౌన్సిలర్ పద్మ, పరశురాం దంపతులు నిరుపేద గర్భిణులకు గురువారం సీమంతం చేశారు. కాలనీలోని మహిళలు తమ ఆడపడుచులుగా భావిస్తూ ఈ మేరకు పసుపు, కుంకుమ, చీర సారెను గర్భిణులకు సాంప్రదాయబద్ధంగా పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దంపతులు మాట్లాడుతూ... ఆడపడుచులను ఆదరించడం మన సంప్రదాయమని, అన్నింటిలో ముందున్న మహిళలు ప్రాణాలను పణంగా పెట్టి శిశువుకి జన్మనిస్తారని, మహిళల త్యాగాలకు హద్దులుండవని కొనియాడారు.

సీసీ రోడ్ల నిర్మాణాలకు వివరాల సేకరణ



పాన్‌గల్: వెంగళాయిపల్లిలోని పలు కాలనీల్లో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా చేపట్టే నిర్మాణాలకు గురువారం పీఆర్ ఏఈ సత్తయ్య ఆధ్వర్యంలో వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ.. సీసీ నిర్మాణాలు లేని కాలనీలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో సీసీ నిర్మాణాలు చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఏఈ పేర్కొన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుసూదన్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



చిన్నంబావి: మండలంలోని లక్ష్మీపల్లిలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను గురువారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. అనారోగ్యంతో రెండు వారాల క్రితం చనిపోయిన గోవుల మాలనర్సింహ, పది రోజుల క్రితం క్యాన్సర్‌తో చనిపోయిన పబ్బ శేఖర్‌గౌడ్ సతీమని పద్మమ్మ కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కృష్ణప్రసాద్ యాదవ్, బీచుపల్లి యాదవ్, వడ్డెమాన్ బిచ్చన్న, తదితరులు ఉన్నారు.

పూజలకు ముస్తాబు

మదనాపురం: మండలంలోని దుప్పల్లి ఎస్సీ కాలనీలో లందబండను ముస్తాబు చేశారు. కాలనీకి చెందిన బొక్కల ఆనందం ఊర్మిలమ్మ దంపతులు సొంత డబ్బులు వెచ్చించి లందబండను కట్టించారు. గ్రామ ప్రజలు గ్రామ దేవతలైన వీరనాగమ్మ, రేణుకాఎల్లమ్మ ఇక్కడ కొలువై ఉండడంతో ప్రజలు ఇక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.



దర్జీలకు అందని కూలి



విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న ఎంపీపీ, ఉపాధ్యాయులు(ఫైల్)

- మూడు మండలాల్లో రూ.7.91 లక్షల బకాయిలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులలో దర్జీలు

పాన్‌గల్: కూలీ తక్కువైనా వృత్తిని నమ్ముకున్న దర్జీలు కష్టపడి రాత్రింబవళ్లు పనిచేసినా ప్రభుత్వం సకాలంలో డబ్బులు ఇవ్వని దుస్థితి. విద్యార్థులకు యూనిఫాం తయారు చేసిన దర్జీలకు తొమ్మిది నెలలైనా బిల్లులు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణలో వారు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇచ్చేది సగం ధరయినా కూలీ పని దొరుకుతుందనే ఆశతో పని ఒప్పుకున్నారు. సొంతంగా కుట్టడం సాధ్యం కాకపోవడంతో తోటి దర్జీలను రోజువారీగా పనిలో నియమించుకుని సకాలంలో యూనిఫాం అందించారు. రోజువారి పెట్టుకున్న దర్జీలకు చేతి నుంచి కూలీ డబ్బులిచ్చారు. ప్రభుత్వం గతంలో సగం డబ్బులు ముందు ఇచ్చి మిగతా సగం విద్యాసంవత్సరం చివరిలో ఇచ్చేది. ఈసారి ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. పాన్‌గల్ మండలంతో పాటు చిన్నంబావి, వీపనగండ్ల మూడు మండలాల్లో కలిపి రూ.7.91 లక్షల వరకు బకాయిలు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

జత కుడితే ఇచ్చేది రూ.50

ప్రైవేట్ మినహా మిగతా అన్ని ప్రభుత్వ రంగ పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా రెండు జతల యూనిఫాం ఉచితంగా అందిస్తోంది. వస్త్రం మండలాల వారీగా సరఫరా చేసి ఎంఈఓల ద్వారా యూనిఫాంలు కుట్టించి విద్యార్థులకు అందిస్తున్నారు. జత యూనిఫాం కుట్టినందుకు కూలీగా రూ.50 చెల్లిస్తున్నారు. గిట్టుబాటు కాకపోయినా గ్రామీణ ప్రాంతాల్లోని దర్జీలు పది రోజులు పని దొరుకుతుందనే భావనతో ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇచ్చే బట్టలో 70 శాతం మహిళా సంఘాల ద్వారా, 30 శాతం నేరుగా దర్జీల ద్వారా కుట్టించి ఇవ్వాలి. ఆరంభంలో తక్కువకు కుట్టేందుకు మహిళా సమాఖ్య సంఘం సభ్యులు ముందుకు రాలేదు. కనీసం 30 శాతం మంది సైతం ఆసక్తి చూపలేదు. దాంతో ఎంఈఓలు దర్జీలనే బతిమిలాడి కుట్టించి యూనిఫాంలను విద్యార్థులకు ఇచ్చారు.

బకాయిలు మండలాల వారీగా ఇలా..

మండలం	పాఠశాలలు	విద్యార్థులు	బకాయిలు(రూ.)
పాన్‌గల్	50	3,865	రూ.3,86,500
చిన్నంబావి	30	1,970	రూ.1.97,000
వీపనగండ్ల	28	2,081	రూ.2,08,100
		మొత్తం:	రూ.7,91,600

డబ్బులు మంజూరు చేయాలి



విద్యార్థుల యూనిఫాంలకు సంబంధించిన కూలీ డబ్బులు త్వరగా మంజూరు చేసి ఇబ్బందులు తొలగించాలి. జత కుడితే తక్కువ కూలీ అయినా.. పని దొరుకుతుందనే ఉద్దేశ్యంతో యూనిఫాం కుట్టాం. అయినా ఇచ్చే కూలీ డబ్బులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కూలీ డబ్బులు మంజూరు చేయాలి.

– సుజాత, దర్జీ, పాన్‌గల్

ఇబ్బందులు తొలగించాలి



విద్యా సంవత్సరం అయిపోతున్నా యూనిఫాంకు సంబంధించిన డబ్బులు మంజూరు చేయట్లేదు. యూనిఫాంలు కట్టేందుకు పని మనుషులను పెట్టుకొని సకాలంలో యూనిఫాంలు అందించాం. పనిచేసిన కూలీ వారు డబ్బులు అడుగుతుండటంతో అప్పులు చేసి వారికి చెల్లించాం.

– రాధ, దర్జీ, చిక్కేపల్లి

మంజూరైన వెంటనే అందిస్తాం



విద్యార్థుల యూనిఫాం కుట్టిన దర్జీల కూలీ డబ్బులు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. ఈ విషయాన్ని జిల్లా అధికారులకు నివేదించాం. మరోమారు పెండింగ్ బిల్లుల వివరాలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి మంజూరు అయ్యేలా తగు చర్యలు తీసుకుంటాం. బిల్లులు మంజూరైన వెంటనే దర్జీలకు అందజేస్తాం.

– లక్ష్మణ్‌నాయక్, ఎంఈఓ, పాన్‌గల్

వరి పంట తెగుళ్లతో అప్రమత్తం

పెబ్బేరు: మండలంలోని బునాదిపురం శివారులోని వరి పంటలను గురువారం వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. యాసంగిలో వాతావరణం మార్పుల వల్ల వరి పంటలు ఎదుగుదల లేకపోవడంతో పాటు అగ్గి తెగులు, సూక్ష్మ పోషకాల లోపాలు ఉన్నాయని రైతులకు హెచ్చరించారు. వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్గితెగులు ఆశించినప్పుడు ఆకులపై మచ్చలు, నలుపు, ముదురు గోధుమ రంగు మచ్చల మధ్య బూడిద లేక తెలుపు రంగులో మచ్చలు ఉండి పాక్షికంగా లేదా మొత్తం ఎండిపోతాయని తెలిపారు. వీటికి నివారణకు ట్రైసైక్లజోల్ 0.6 గ్రా లేదా ఐసోప్రోథయాలేన్ 1.5 మి.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ లీటరు నీటికి చొప్పున కలుపుకొని తెగులు ఉధృతి, నెలకొన్న వాతావరణ పరిస్థితులను బట్టి 10 నుంచి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ సత్యం బాబు, వ్యవసాయ అధికారి చంద్రమౌళి, ఏఈ నరేష్, రైతులు విజయ్‌గౌడ్, ఎల్లస్వామి, రవీందర్, కురుమన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

అక్రమ నిర్మాణాలు అడ్డుకుంటే దాడులా?

వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలోని పదో వార్డులో రహదారిని ఆక్రమించుకొని ఇళ్లు నిర్మిస్తున్నారని, ఇది సరైంది కాదని అడ్డుచెప్పేందుకు వెళ్లిన వార్డు కౌన్సిలర్ జయసుధ, భర్త మధుసూదన్‌పై సదరు ఇంటి యజమానులు గురువారం దాడి చేసినట్లు కౌన్సిలర్ జయసుధ తెలిపారు. ఈ మేరకు చేతికి బలమైన గాయం అయిందని వాపోయారు. విషయం తెలుసుకున్న అధికార, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో సమావేశమై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ కొత్త చట్టం ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లు నిర్మిస్తుంటే సెట్ బ్యాక్ వదలకుండా ముందుకెళ్లడం ఏంటని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న సదరు ఇంటి యజమానిపై తక్షణం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డిని కోరారు. అనంతరం నిందితుడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, నక్క రాములు, బీఆర్‌ఎస్ నాయకులు శేఖర్, శరవంద, కాంగ్రెస్ కౌన్సి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళలను సన్మానిస్తున్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి

ఖిల్లాఘనపురం: ప్రస్తుత సమయంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఖిల్లాఘనపురం సర్పంచ్ వెంకటరమణ అన్నారు. గురువారం మహిళా సాధికారతపై పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా శక్తి దేశానికి ఎంతో అవసరమన్నారు. మహిళలు ఇంటి పనులు, కుటుంబ పోషణ చేసుకుంటూనే ప్రత్యేక రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. అనంతరం మహిళలను శాలువాలతో సన్మానించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్యాన్ లేకపోవడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పడంతో సర్పంచ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవితేజ, ఎంపీటీసీ సభ్యులు ఆశాజ్యోతి, క్యామ వాణి, ఉప సర్పంచు యాదయ్య, మణెమ్మ, అంజమ్మ, సాలెహాబేగం, బాలీశ్వరమ్మ, బుడ్డమ్మ, చెన్నయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బండి సంజయ్ రాక

అమరచింత: పట్టణానికి చెందిన అడ్వకేట్ వీరబ్రహ్మచారిని పరామర్శించడంతో పాటు బీజేపీ కార్యకర్తలతో జరిగే సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ అమరచింతకు వస్తున్నారని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజు, పట్టణ బీజేపీ అధ్యక్షుడు క్యామ భాస్కర్ తెలిపారు. పట్టణానికి చెందిన మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్వకేట్ వీరబ్రహ్మచారి తండ్రి విశ్వనాథచారి దశ దినకర్మలో బండి సంజయ్ పాల్గొంటారన్నారు. అనంతరం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేస్తారని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గోపాల్‌పేట: అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మల్లేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. గురువారం తెల్లవారుజామున పోలీసులు ఏదుట్ల శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా అదే సమయంలో ఇసుక ట్రాక్టర్ ఎదురుగా వచ్చిందన్నారు. ఇసుక తరలింపునకు సంబంధించిన అనుమతి పత్రాలు చూపించాలని కోరగా వారు ఎటువంటి అనుమతి పత్రాలు చూపించలేదు. దీంతో ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

తాగునీటి సమస్య తీర్చండి

వనపర్తి టౌన్: పట్టణంలోని 22వ వార్డులో వారం రోజులుగా తాగునీటి సమస్య నెలకొందని, తక్షణం పరిష్కరించాలని బీఆర్‌ఎస్ నాయకుడు మెకానిక్ శ్రీను ఆధ్వర్యంలో కాలనీవాసులు గురువారం మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రెయినేజీ ఆధునికీకరణలో భాగంగా పైప్‌లైన్ పగిలిపోవడం, పెద్ద పైప్‌లైన్లు మరమ్మతు కారణంగా ఈ ప్రాంతానికి తాగునీరు అందడం లేదని కమిషనర్ దృష్టికి తెచ్చారు. సమస్యను విన్న కమిషనర్ కాలనీవాసులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి శుక్రవారం సాయంత్రం నాటికి సమస్యను పరిష్కరించాలని వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు.



'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

పాన్‌గల్: అంధత్వం నివారించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు సూచించారు. గురువారం మండలంలోని దావాజిపల్లి, రేమద్దుల, మంగళ్లపల్లిలో కంటి వెలుగు శిబిరాలను ప్రజాప్రతినిధులు ప్రారంభించి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకటయ్యయాదవ్, మంజుల, అంజి, ఎంపీటీసీ లు లక్ష్మి, రవికుమార్, మాజీ సర్పంచ్ ఠాకూర్‌నాయక్, తిరుపతయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

186 మందికి..

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని నాగరాల పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో 186 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని మండల వైద్యాధికారి రాముడు తెలిపారు. వారిలో 10 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేశామని, 14 మందికి అవసరమైన అద్దాల తయారీకి సిఫార్సు చేశామన్నారు. 20 మందిని ఆపరేషన్ అవసరం ఉన్న వారిగా గుర్తించామని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పవన్‌కుమార్, ప్రియాంక, సూపర్‌వైజర్ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



తూంకుంటలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైద్య సిబ్బంది

చిన్నంబావి: మండలంలోని బెక్కెం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో గురువారం 192 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 28 మందికి రీడింగ్ అద్దాలు ఇచ్చారు. 17 మందికి అద్దాల తయారీకి పంపించారు. 14 మందికి ఆపరేషన్లు అవసరమని వీపనగండ్ల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, కంటి వెలుగు క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ హేమవర్ధన్ తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ రవినారాయణ సందర్శించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగరత్నమ్మ, కళమ్మ, ఆప్తమాలజిస్టు పృథ్వీరాజ్, హెల్త్ అసిస్టెంట్ రాములు, జహంగీర్, డీఈఓ చంద్రశేఖర్, ఏఎన్‌ఎం రాధిక, ఆశాకార్యకర్తలు యశోదాబాయి, లక్ష్మి, రామచంద్రమ్మ, పుష్పావతి పాల్గొన్నారు.

తూంకుంటలో..

వీపనగండ్ల: మండలంలోని తూంకుంటలో గురువారం కంటివెలుగు కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి వంశీకృష్ణ ప్రారంభించారు. మండలంలో ఇప్పటికే గోవర్ధనగిరి, వీపనగండ్ల, సంగినేనిపల్లిలో కంటి వైద్య శిబిరాలను విజయవంతం చేశామని తెలిపారు. మొదటి రోజు తూంకుంటలో 156 మందికి కంటి పరీక్షలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలిద్దాం

మదనాపురం: గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడుతున్నారని, దీనిని నివారించాలని మాస్టర్ ట్రెయినర్లు రమేష్, షరీఫ్ సూచించారు. గురువారం మదనాపురం ఎంపీడీఓ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ ఫేస్ టు మార్గదర్శకాలపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు వీఓఏ ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి, ప్రజలకు అవగాహన కల్పించి వారిని భాగస్వామ్యం చేయాలని కోరారు. ఇంకుడు గుంతల వాడకం, నిర్వహణ తదితర వాటిని వివరించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేంద్రం ఎంపీఓ పుష్పలత, ట్రెయినర్లు కురుమయ్య, రఘు, సత్యం, రాజు పాల్గొన్నారు.



సర్పంచ్‌లకు అవగాహన కల్పిస్తున్న రమేష్

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమా?

ఆత్మకూరు: నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రాష్ట్ర ప్రజలను నిండా ముంచారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్, రెయిన్‌బో హోటల్ అధినేత విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని గురువారం ఆత్మకూర్‌లోని పలు పాఠశాలల్లో కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక యువత హోటళ్లలో సర్వర్లుగా, క్యాటరింగ్ బాయ్స్‌గా పనిచేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికి మాత్రమే లబ్ధి చేకూరిందని ఆరోపించారు. 20ఏళ్ల క్రితం ఉస్మానియా యూనివర్శిటీతో పాటు అన్ని ప్రభుత్వ విద్యాలయాలు ఏవిధంగా ఉన్నాయో ప్రస్తుతం కూడా అదేవిధంగా దీన పరిస్థితుల్లో ఉన్నాయని విమర్శించారు. అధికార మదంతో కేసీఆర్ నియంతలా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ ఉపాధ్యాయులు రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయూబ్‌ఖాన్, తులసీరాజ్, పరమేష్, నల్గొండ శ్రీను, రహమతుల్లా, గణేష్, భగవంత్, శ్రీను, విష్ణు, బుచ్చన్న, హరీష్‌గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దళితులపై దాడులు సరికాదు

ఆత్మకూర్: పిన్నంచర్లలో దళితులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఆత్మకూర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. కేవీపీఎస్, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ, ప్రజాపంథా, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించి గాంధీచౌక్‌లో రాస్తారోకో చేపట్టారు. జనవరి 26న పిన్నంచర్లలో అగ్రవర్ణ కులాలకు చెందిన సర్పంచ్, అతడి వర్గీయులు దళితులపై దాడి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని, దాడి జరిగిన రోజు ఫిర్యాదు చేసినా అరెస్ట్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. దాడి చేయడమే కాకుండా తమపైనే దాడి జరిగిందని తప్పుడు ఫిర్యాదు చేశారని ఆరోపించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి దళితులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అజయ్, ప్రకాష్, రాజు, కురుమూర్తి, సత్యం, బుచ్చన్న, అబ్రహం, రాబర్ట్, ప్రసాద్, వెంకటయ్య, శివ, అశోక్, రాములు, మన్మోహన్, నరేష్, పిన్నంచర్ల గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



రాస్తారోకో నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మహిళలపై వివక్ష చూపొద్దు

అమరచింత: మహిళలపై జరుగుతున్న దాడులను నివారించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల అన్నారు. ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు, మనువాద దాడికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో మహిళలపై ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక దోపిడి కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఆకాశవాణి, అనంతమ్మ, వెంకటేష్, మాణిక్యమ్మ, చిన్నారి సత్యమ్మ, షాహీన్, పద్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయిలీల

మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలి

వీపనగండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో బృహత్ పల్లె ప్రకృతి వనాల్లో పెంచుతున్న మొక్కలకు సరిపడా నీరు అందక ఎండిపోయే దశకు చేరుకున్నాయి. మండల కేంద్రంతో పాటు తూంకుంట, కల్వరాల తదితర గ్రామాలలో బృహత్ పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలను సంరక్షించేందుకు సరైన సిబ్బందిని నియమించినా.. నీటి వసతి లేకపోవడంతో మొక్కలు ఎండిపోయే దశకు చేరుకుంటున్నాయి. తూంకుంటలో ఏర్పాటు చేసిన బృహత్ పల్లెప్రకృతి వనంలోని మొక్కలు పూర్తిగా ఎండే దశకు చేరుకుంటున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి వసతి ఏర్పాటు చేసి మొక్కలను బతికించాలని కోరుతున్నారు.



తూంకుంట పల్లెప్రకృతివనంలో ఎండిపోయే దశకు చేరుకున్న మొక్కలు

బస్సుయాత్ర

కోడేరు: బీజేపీ మతతత్వ విధానాలకు అడ్డుకట్ట వేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 30వరకు కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. బీజేపీ విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు బస్సుయాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలో బస్సుయాత్ర అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తారాసింగ్, శివశంకర్, కార్తిక్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

అమరచింత: విద్యార్థులకు విద్యా బుద్ధులే కాకుండా క్రమశిక్షణ కూడా ముఖ్యమని అమరచింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపధ్యాయుడు బలరాముడు అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులు వింత ఆకారాల్లో హెయిల్ స్టైల్‌తో తరగతులకు హాజరవుతున్నారు. దీనిపై ప్రధానోపోధ్యాయుడు తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. అయినప్పటికీ విద్యార్థుల ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో గురువారం పాఠశాల ఆవరణంలో బార్బర్‌ను పిలిపించి 16 మంది విద్యార్థులకు కటింగ్ చేయించారు.



దర్గా షరీఫ్ వద్ద పారిశుద్ధ్య పనులు



అమరచింత: పట్టణంలో శ్రీసయ్యద్‌షా రాజావళి ఉర్సు శుక్రవారం నుంచి ప్రారంభం అవుతుండడంతో దర్గా పరిసరాల్లో పారిశుద్ధ్య పనులను చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ తెలిపారు. గురువారం మున్సిపాలిటీకి చెందిన పారిశుద్ధ్య కార్మికులతో దర్గా పరిసరాల్లో పెరిగిన ముళ్ల పొదలు, చెత్తాచెదారం తొలగించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నామన్నారు. దర్గా వద్ద తాగునీటి వసతిని కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్ ఖాజా, ఆర్‌ఐ క్రిష్ణయ్య, అకౌంటెంట్ ఇందిర, నాగభూషణంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు ఎదగాలి

పెద్దకొత్తపల్లి: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని జీసీడీఓ సూర్యచైతన్య సూచించారు. గురువారం కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీఎస్‌ఓ కృష్ణారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఏఎస్‌ఓ లత, సిబ్బంది అనూష, స్వరూప, మైథిలి, శ్రీలత, అరుణ, సరస్వతి, రంగమ్మ, విమల, రమాదేవి, పరిమళ, అరుణ పాల్గొన్నారు.